మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.



e-paper
click to download

# లండన్‌లో 'తాళ్' పిల్లల పండుగ




లండన్: బాలల దినోత్సవాన్ని లండన్ తెలుగు సంఘం(తాళ్) ఘనంగా నిర్వహించింది. నవంబర్ 14న లండన్‌లోని ఈల్స్‌వర్త్‌లో నిర్వహించిన ఈ ఉత్సవానికి హాన్స్‌లో మేయర్ క్లొలిన్ ఈల్లార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 50 మంది చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశ భక్తి గీతాలు, కర్ణాటక సంగీతం, వేమన పద్యాలు, భరత నాట్యం, జానపద నృత్యాలు, సినీమా డాన్సులతో పాటు పియనో వాయిద్యం, భారతదేశ రాజధానుల పేర్లు చెప్పడం, చాచా నెహ్రూ గురించి ప్రసంగం వంటి అంశాలలో చిన్నారులు విశేష ప్రతిభ కనబరిచారు. కందుకూరి ఐశ్వర్య ఈ కార్యమ్రాన్ని నిర్వహించారు. పిల్లలు ప్రదర్శించిన ఫ్యాషన్ షోలో వేషధారణలు ఆహూతులను అబ్బురపరిచాయి.

హాన్స్‌లో మేయర్ క్లొలిన్ ఈల్లార్ మాట్లాడుతూ బ్రిటన్‌లో పిల్లలకు ప్రత్యేకంగా బాలల దినోత్సవం లేదని, భారతదేశంలో పిల్లల పండుగ జరుపుకోవడాన్ని ఆయన ప్రశంసించారు. చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు తనకు చాలా ఆనందం కలిగించాయని అన్నారు. తమ పిల్లలను సాంస్కృతిక కళలపైపు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, తాళ్‌కు ఆయన అభినందించారు. తెలుగు భాష, సంస్కృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తాళ్ చైర్మన్ రామానాయుడు, అధ్యక్షుడు డాక్టర్ దానోజు రాములు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

కార్యక్రమంలో నిర్వహించిన ఆటల పోటీల్లో బాలలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. రాగసుధ, నోముల అనిత, ధర్మావతి, సంజయ్ బైర్రాజు, పసునూరి కిరణ్, రాజ్‌రెడ్డి, అర్పిత, మోచర్ల రవి, కోట మల్లేష్, కందుకూరి సూర్య, లింగారావు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్నారు.

**More Headlines**

| | |
|---|---|
| అట్లాంటాలో 'గాటా' దీపావళి సంబరాలు | ఉత్సాహంగా టీఏజీసీ దీపావళి వేడుకలు |
| అరవింద్ శర్మకు ఆరేళ్ల జైలు | గుర్మైల్ సింగ్ హత్యలో ఇద్దరికి జీవితఖైదు |
| వైట్‌హౌస్‌లో కాల్ పెన్ రీఎంట్రీ | సందీప్ వర్మకు అమెరికాలో జైలు |
| కెనడా పార్లమెంట్‌లో దీపావళి సందడి | ప్రపంచానికి స్ఫూర్తి ఇలా భట్: క్లింటన్ |
| ఎన్నారైలకు ఆరోగ్యంపై అవగాహన ఉంది | యూకెలో హై షరీఫ్‌గా రేషమ్ సింగ్ |
| పి.ఆర్.ఎస్ ఒబెరాయ్‌కి అవార్డు | జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు |
| దామోదర్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ ఎన్నారైల గరం | శాశ్వత పౌరసత్వ కార్డుల కోసం కెనడియన్ల క్యూ |
| ప్రణయ విహారంలో ప్రాణం లీనం | మన్మోహన్ సింగ్‌కు హాలీవుడ్ భామ టాంటాం లేఖ |
| అమెరికా విదేశీ విద్యార్థుల జాబితాలో భారత్ టాప్-2 | ఆఫ్రికాలో అధికారికంగా భారతీయుల ఆగమనోత్సవాలు |

- భారత వైద్య నిపుణులకు మలేసియా ఆహ్వానం
- ఎమ్ఐసీ అధ్యక్షుని పరువునష్టం దావా కొట్టివేత

1 2 3 4

Back to Listing Page

(0) Comments so far

## కామెంట్స్

Post Your Comments:

Submit

Home | News | Business | Sports | Cinema | Blogs | Gallery
About Us

Entire Contents © 2008 Sakshi
Contact Us